REGD. No. H 18 ఏడిప్రతి 0–25 పై. 7-4-67 శుక్రవారం

శ్రీమతికి
కలకాలపు పంట
కాల్ గ్యాస్‌తో వంట
పొగతోలేదు తంట
★ ★ ★ ★
రెడ్డీ అండ్ రెడ్డీ
ఫోన్: 666—నెల్లూరు.
బ్రా. డీలు:- గూడూరు, కావలి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 14

ఉగాదికి
అన్ని కొత్తరకాలు
పొందూరు ఖద్దరు ధోవతులు,
షర్టింగులు, కండువాలు,
చీరెలు వచ్చివున్నవి.
స్వదేశీ ఖాదీ భాండార్
ట్రంకురోడ్డు — నెల్లూరు.

# ఏ. సి. మంత్రిత్వం—

## ఇటుస్వవర్గీయులను, అటుతిరుగుబాటు వర్గీయులను తృప్తిపరచలేకపోయారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

## పి. డి. ఎఫ్., జనకాంగ్రెస్ సభ్యులతో స్వతంత్ర ప్రతిపక్షం?

### కొండయ్యకు రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిత్వం

(మా హైదరాబాదు విలేఖరి)

అందరూ ఇంతకాలం నిరీక్షిస్తున్న మంత్రివర్గ విస్తరణ జరిగిపోయింది. ఐదుగురు కొత్తమంత్రులు ప్రమాణ స్వీకరణ చేశారు. వారు నిర్వహించవలసినశాఖలను నిర్ణయించారు. వారి ధర్మమా అని అదివరకు స్టేట్ మినిస్టర్లుగావున్న ఆరుగురు కూడా కేబినెట్ హోదాగల మంత్రులయ్యారు. అసలు మంత్రులు మంత్రులే. కేబినెట్ హోదావున్నా, స్టేట్ మినిస్టర్



ఎవ్వరినీ సంతృప్తిపరచలేకపోయిన ముఖ్యమంత్రి

హోదావున్నా, అధికారాల్లో, వేతనంలో, కారు, నివాసగృహం, సిబ్బందిలాంటి హంగామాలన్నీ సమానం. మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ హోదావున్నవారికి వోటుచేసే అధికారముంటుంది. ఐతే కేబినెట్‌లో వోటుకువచ్చే సందర్భాలు అసలు వుండవూ అంటే తప్పుకాదు. ఐనా ముఖ్యమంత్రి అండనునిలచి, ఆయన, ఆయన వర్గం అన్నివిధాలా విజయం పొందడానికి సహాయపడిన నరసింహారావు, గురుమూర్తి గారలు తమకు "ప్రమోషను" కావాలని చాలాకాలంగా కోరుతున్నారు. కె. వి. నారాయణరెడ్డిగారికికూడా ఆ హోదాలేనిదే మంత్రివర్గంలో చేరడం నామోషనిపించింది. ఐవన్నీచూసి అసలు ఈ అర్థం లేని ఈ తేడాలను తొలగించడమే విజ్ఞత అనుకొని వుంటారు ముఖ్యమంత్రి.

ఏ. సి. సుబ్బారెడ్డిగారు, ఆయన సీనియారిటీకి, రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ప్రతిపత్తికి తగిన హోదాతో, మంత్రివర్గంలో చేరారని క్రితం శుక్రవారంరాత్రే, ఏ. సి. ముఖ్యమంత్రితో 45 నిమిషాలు సంభాషించిన అనంతరమే, తేలిపోయింది.

కొత్తమంత్రులైదుగురిలో ఇద్దరు తిరుగుబాటు వర్గానికి చెందినవారని చెబుతున్నారు. వీరిలో ఒకరు మహబూబు నగర్ నియోజకవర్గాన్నుంచి ఎన్నికైన మొహ్మద్ ఇబ్రాహీమ్ అలీ, అని. ఈయనకు టికెట్టు, సంజీవరెడ్డి, సంజీవయ్యగారల కారణంగానే లభించింది. కాని ఎన్నికైన నాటినుంచి ఈయన తిరుగుబాటు వర్గానికి దూరంగానే వుంటున్నారు. ఈయన్ను తిరుగుబాటు వర్గానికి చెందిన వ్యక్తి అని ఖచ్చితంగా చెప్పలేము. అలా అని ఆవర్గంకూడా ఒప్పుకోవడంలేదు. కనుక ఏ. సి. ఒక్కరే ఆ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

తమలో ఏఒక్కరినితీసుకున్నా చేరవలసిందేనన్నవైఖరి ఏ. సి., నూకల, పి.వి.జి. ప్రభృతులు వహించారు. కాని వెంగళరావు, ఏ. సి. రెడ్డి మొదలైనవారికి అది అంతగా ఇష్టంలేదు. తమ వర్గానికి తగినట్టుగా ఐదుగురికి కాకపోయినా ముగ్గురికైనా, మూడుప్రాంతాలనుంచి, అవకాశమివ్వాలని భావించారు. కాగా ఏ. సి. మంత్రివర్గంలో చేరిపోవడంతో ఈవర్గమంతా సంతృప్తి చెందిందనుకోవడం పొరబాటు అవుతుంది.

ఏ. సి. మంత్రివర్గంలో చేరారనే వార్త రాగానే నెల్లూరీయులు, ముఖ్యమంత్రివర్గానికి చెందిన ఇతర్లు పలువురు ముఖ్యమంత్రి వద్ద నిరాయింపున మ్మెలాంటిది చేశారు. అలాగే వరంగల్లు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి అనుయాయులు వుమ్మడిగా ముఖ్యమంత్రివద్దకు పోయి, వచ్చే ఐదుసంవత్సరాల దాక మా మద్దతు మీకు వుండాలంటే నూకలను మంత్రి చేయవద్దు, మాలో ఎవరికీ అవకాశ మివ్వకపోయినా పరవాలేదు అని ఖచ్చితంగా చెప్పేశారు.

ఏ. సి. ని మంత్రివర్గంలో చేర్చుకొనడానికి గట్టిగా విముఖంగా వున్నవారిలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారుకూడా వున్నారు. కడపజిల్లాలో తమ వర్గానికి చెందినవారినెవరినైనా చేర్చుకోవాలని కూడా ఆయనకోరిక. మంగళవారం ఉదయం జరిగిన ప్రమాణస్వీకరణోత్సవానికి తిమ్మారెడ్డిగారు హాజరుకాలేదు. దానికి కారణం ఆయన అనమ్మతేనని వాకిలిక లు చెబుతున్నారు.

ఏమైనా వ్యతిరేకత ఎంతవున్నా,

— కొరవ 7 వ పేజీలో

## ప్రారంభంలోనే ప్రభంజనం!

ఏ. సి. మంత్రిత్వం ప్రారంభంలోనే ఒక చిన్న తుఫానుచిరినట్టుంది. కమర్షియల్ టాక్సెస్‌శాఖ కె. వి. నారాయణరెడ్డిగారికివ్వబడింది. కాని అదితనకు వాగ్దానం చేయబడిందని, అదివ్వకుంటే తాను రాజీనామా ఇచ్చివేస్తానని ప్రమాణస్వీకారోత్సవ క్షణంలో ఏ.సి. బెదరించారట. ఆదిలోనే రభస ఎందుకని నారాయణరెడ్డిగారి సమ్మతిమీదనే, ఆశాఖను ఏ. సి. కిచ్చారట. ఇలాంటి గొడవలు ముమ్ముందు ఎన్ని వుండబోతాయో!




మీ మాస్సే - ఫెర్గూసన్
MASSEY - FERGUSON
మెషినరీవల్ల
పూర్తిలాభం పొందండి.

మీ ఎం. ఎఫ్. మెషిన్లను, వాటి పరికరాలను మీ ఎం. ఎఫ్. స్పెషలిస్టుచేత క్రమంతప్పకుండ సర్వీసింగు, మెయింటెనెన్సుచేయించి వాటిని నిర్దుష్టమైనస్థితిలో వుంచండి. శిక్షణపొందిన మా సర్వీస్ యింజనీర్లు ఎం. ఎఫ్. పరికరాలతో పనిచేసి, అసలైన ఎం. ఎఫ్. కొత్త భాగాలను మాత్రమే అమర్చుతారు. మాస్సే-ఫెర్గూసన్ మెషిన్లకు అత్యుత్తమమైన సర్వీసింగు, మెయింటెనెన్సు అవసరము. మా సౌకర్యములకు టఫే (TAFE) మద్రాసువారి అండదండలు కలవు. వారు ఈ పరిశ్రమలో సాటిలేని, ప్రపంచ వ్యాప్తమైన ఎం. ఎఫ్. ఆర్గనైజేషన్ సహాయ సహకారములతో, యిండియాలో మాస్సే-ఫెర్గూసన్ ట్రాక్టర్లను, వ్యవసాయ యంత్రములను తయారు చేయుచున్నారు.

TAFE
MASSEY FERGUSON

నెయులాడీలరు:
నెల్లూరు - చిత్తూరుజిల్లాలకు
యం. జి. బ్రదర్సు.
పొగతోట ఫోన్ : 306. నెల్లూరు.

## ప్లవంగ పంచాంగ పఠనం

# సువృష్టి, సుభిక్షం

## ధరలధికం: చీకటిమార్కెట్ శుభం!

### సాముదాయక ఫలమ్

ఈ ప్లవంగ నామ సంవత్సరమందు రవ్యాది శుభ పాపగ్రహములు తొమ్మిదింటికి పేడు అధిపత్యములు శుభగ్రహము లకువచ్చినవి. ఇట్లు వర్షం, పంటలు, ధన ధాన్యములు, ధరలు సంతృప్తికరము. ఐతే జగల్లగ్నమీనరాశిన బుధ నీచ, రాజ్య స్థానమును శని వీక్షణలు- ఇరీతి మృత్యో

శ్రీ నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

త్పాతము, క్షయము, భయము, శత్రు బాధ, ప్రజాపాలకుల అన్యోన్యవైషమ్యం, అశనిపాతం–ఇవి సూచించినను జగల్లగ్న వర్షలగ్నములకు గురువీక్షణయున్నందున వ్రాబలదోషములకు అన్నదమివ్వక సుఖ సుభిక్షప్రశాంతికి దోహదకారిగా యుండ గలదు. దుర్మార్గులు అధికము, సన్మార్గులు తక్కువ.

### వర్షాలు

చైత్రవైశాఖములు తొలకరివాన, జ్యేష్ఠా షాఢములు కర్షకానుకూలవర్షము, శ్రావణమున గాలితోకూడిన మేఘము పురుము లతో అల్పాధిక ఖండఖండవృష్టి, భాద్రపద ఆశ్వయుజ కార్తీకములు సస్యాను కూలను వృష్టి కలిగి నదీనదములు చక్కగా ప్రవహించును. మూడుతూముల వర్షం, నాలుగుతూముల గాలి, పదకొండు తీనములు పంట అధికముగావండును.

### పంటలు

వేరుశనగ, జొన్న, సజ్జ, కొర్ర, కంది, పెసర, శనగ, మిర్చి ముప్పాతికపంట. వరి మొదలుగాగల సీటిపంటలన్నియు, వలదొకులు పూర్ణపంట. మొత్తమున సరా

సరి మెట్ట, మాగాణి, పునాస పైరుపంట లన్నియు ఇంచుమించు పూర్ణముగ ఫలించ గలవు.

### ధాన్యము

సర్వత్రా సమృద్ధిగా ఆహారధాన్యములు కొరతలేక యుండునుకాని, ధాన్యోత్పత్తి నందున ధాన్యం ప్రత్యక్షదృశ్యమునకు అవకాశమీయజాలదు.

### ధరలు

బంగారాదిలోహాదులు, ధాన్యాదులు ధరలధికము.

### నవ నాయకులు

రాజు చంద్రుడు, మంత్రి శుక్రుడు, సేనాధిపతి గురువు, సస్యాధిపతి చంద్రుడు, ధాన్యాధిపతి శని, అర్ఘాధిపతి గురువు, మేఘాధిపతి గురువు, రసాధిపతి బుధుడు, నీరసాధిపతి రవి, పశుపాలకుడు గోపాలుడు, స్థానసంరక్షకుడు శ్రీకృష్ణుడు.

## నవ నాయకుల ఫలములు

### రాజు చంద్రుడు

వరి, గోధుమ, చెరకు విశేషముగ పండును. యజ్ఞ యాగాది సత్కర్మములు, వేదశ్రవణాదులు అవని ప్రకాశించును.

### మంత్రి శుక్రుడు

సరససల్లాపములందు స్త్రీ–పురుషులు ప్రీతి. ధాన్యము విశేషముగాపండును. గోవులు సమృద్ధిగ పాలిచ్చుచుండును. మందవర్షములు కురియును.

### సేనాధిపతి గురువు

ప్రజలు అన్యోన్యశ్రద్ధకలవారై దేవతో త్సవాది మంచికార్యములయందు ప్రవత్తి గలవారగుదురు. బ్రాహ్మణులు బ్రహ్మ కర్మనిత్యానుష్ఠానములు ఆచరింతురు. పాలకులు ప్రజలయందానక్తికలిగి పాలింతురు.

### సస్యాధిపతి చంద్రుడు

మెట్ట, మాగాణి పైరులు, వృక్షములు సర్వసస్యములు సమృద్ధిగా సంపూర్ణముగ ఫలించును.

### ధాన్యాధిపతి శని

నల్లటిధాన్యములు నల్లభూమియందు సంపూర్ణముగ ఫలించును.

### అర్ఘాధిపతి గురువు

భూమియందు అనుకూలవర్షము కురిసి ధన, ధాన్య సమృద్ధిగా మంగళవేద శ్రవణములచే ప్రజలు ఆనందపరులై ప్రకాశించగలరు.

### మేఘాధిపతి గురువు

వర్షములతో, సస్యములతో భూమి నిండియుండును. పూర్ణమైనధరలు కలుగును. జనులు, శిశు పశ్వాదులు రోగాదిభయ వినర్జితులై సుఖముగానుందురు.

—కొరవ 10 వ పేజీలో

## లోకవృత్తం

లోకసంచారి

- ★ అమెరికా ఆహార రాజకీయాలు
- ★ టిబెట్ విమోచనం మన విదేశాంగ నీతిలో ముఖ్యభాగం కావాలె!
- ★ స్వెత్లానా విషయంలో గందరగోళ మంతా రష్యా అంటే భయంవల్లనేగదా!

మనవంటి ఆకలిగొన్నసీమలకు అన్న దానం చేయవలసిందని అమెరికా అనేక రాజ్యాలను కోరింది అన్నదానమనగా ఉచితంగా ఆహారధాన్యాలు సప్లయిచేయడం కాదు. అవసరంగల సీమలకు సరసమైన ఖరీదుకు ధాన్యం సప్లయిచేస్తే దానం చేసినట్లే.

అన్నదానం స్వల్పంగాచేసే వ్రదేశాలు ప్రపంచంలో లేవనికాదు. చాల కొంచిగా వున్నవి. అవి దానంచేయగలిగింది అత్యల్పం. శక్తివంచనలేక దానంచేసిన ఈ దేశాలకు మనం సర్వదాకృతజ్ఞులం.

కాని, ఇప్పుడు అమెరికా అడిగింది వేరానికి గింజలివ్వడంలో ఒకపద్ధతిగల పథకం.

గతనాలుగు సంవత్సరాలుగా పశ్చిమ తదితర యూరప్‌సీమలు అనేకం అమెరికాతో వ్యాపారపు లావాదేవి చర్చలు సాగిస్తున్నవి. వాణిజ్యపు సుంకాలు తగ్గింది వ్యాపారాలను అధికం చేసుకోవలెనని సంకల్పం.

బ్రిటన్ అమెరికాకోర్కె సంగీకరించి పాలుకు 15కోట్ల రూపాయల విలువగల ఆహారాన్ని ఆకలిగొన్న దేశాలకు ఇవ్వ డానికి ఒప్పుకున్నది. కాని జపాన్, పశ్చిమ జర్మనీ, హాలండ్ మొదలైన కొన్ని దేశాలకీ పద్ధతి నచ్చలేదు. ఇవి ఆహారాన్ని దిగుమతి చేసుకునే పారిశ్రామికదేశాలు.

అథవా ఈ దేశాలుమిగిలినవి దొరికితే అమెరికాతో ఈ దేశాలకుగల లావాదేవి సుంకాలలో ఈ దేశాలకు అనుకూలమైన ఏర్పాట్లు కొన్ని చేయకతప్పదు. ఇంత హంగామాచేసి, ఆ దేశాలచేత ఆహారపు ఒప్పందాన్ని మనం బలవంతంగా చేయించడ మెందుకని అమెరికాలో పలుకుబడి గల వర్గాలు ఒత్తిడిచేస్తున్నవి.

ఆ ఒత్తిడికి జాన్‌సన్ ప్రభుత్వం

—కొరవ 8 వ పేజీలో

ఎల్లప్పుడు మా నాగలి మార్కు క్రిమి సంహారక మందులువాడి మీ అమూల్యమైన పంటలను కాపాడండి.



PLOUGH BRAND

ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెల్లూరు-2.

## వారం వారం

దేశ ద్రిమ్మరి

## స్పర్ధస్థానే మేల్కొల్పువస్తే ముందున్నవి మంచిరోజులే!

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక స్థాయిలోలేదు. ప్రధాన మంత్రులిద్దరిలో యెంతటి తీవ్రమైన భేదాభిప్రాయాలు తమ అంతరంగములందు దాగివున్నవో తెలుస్తూనేవున్నది. డీవాల్యుయేషన్ (రూపాయ విలువ తగ్గింపు) ఎవరు చేశారో, ఎందుకు చేశారో తనకు తెలియకున్నా వాస్తవపరిస్థితి గమనించి ప్రస్తుతం నడుచుకోవడం ధర్మమని నేటి ఆర్థికమంత్రి పలికినారు.

ఇక ఆహారసమస్య అంటారా? రాను-రాను మరింత క్లిష్టమవుతుందని కేంద్ర ఆహారమంత్రి హామీ (!) ఇచ్చినాడు. జగజీవనమేమోకాని రామా! భారత జన జీవనం అతి సంకటమైపోయింది. స్వరాష్ట్రమైనా బీహార్ వృత్తాంతం వింటున్నావా?

ప్రణాళికసంగతి చూదామా అంటే, వెలుపలనుంచి ఏరికోరి తెచ్చుకున్న మహామేధావి (శ్రీ. శే. నెహరూ దాక్షిణ్యఫలం) నేడు మన ఆర్థిక సంకటానికి మహామంత్రియైనాడనే కర్ణకఠోరమైన విమర్శలు విన వస్తున్నవి.

ముమ్మందు జాగ్రత్తపడకపోతే ద్రవ్యోల్బణం మితిమీరవచ్చునని, అందువలన ముందున్నది మొసళ్లపండుగని హెచ్చరించే జోస్యులుకూడా దేశాన లేకపోలేదు.

—కొరవ 8 వ పేజీలో

